నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | జులై 31, 2024 | www.navatelangana.com

సమయపాలనేది..?

- ఉపాధ్యాయుల తీరుపై డీఎల్‌పీవో అసంతృప్తి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలో మంగళవారం ఎల్లారెడ్డి డిఎల్‌పిఓ సురేందర్ పారిశుధ్య పనులను పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని అదే విధంగా ప్రైమరీ స్కూల్లో ఉపాధ్యాయులు లేరని అన్నారు. అదే విధంగా విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పట్ల అవగాహన లేకుండా పోయిందని ఆయన అన్నారు. ప్రతి శుక్రవారం, మంగళవారం నాగిరెడ్డిపేటలో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ తమ పనులను సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు తమ తీరును మార్చుకోవాలని ఆయన అన్నారు. గ్రామాలలో పరిశుద్ధ పనులు కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రేషన్ దుకాణం డీలర్ షిప్‌ను రద్దు చేయాలి



వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓ రేషన్ షాప్ డీలర్ షిప్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ గ్రామస్తులు దోమకొండ డిప్యూటీ తహసీల్దార్ రేఖ, ఆర్డీడో, జిల్లా కలెక్టర్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాప రాంచంద్రం మాట్లాడుతూ సంగమేశ్వర్ గ్రామం లో ఓ రేషన్ దుకాణం ను గత కొన్ని ఏళ్ల క్రితం కొమ్ము అరుణ జ్యోతికి ప్రభుత్వం కేటాయించిందని, కానీ వివిధ అనివార్య కారణాల వల్ల 13 ఏళ్ల క్రితం ఆమె రాజీనామా చేసినట్టు తెలిపారు. అప్పటి నుండి గ్రామానికి చెందిన వ్యక్తులకు కాకుండా ఇతర గ్రామాలకు చెందిన ఓ మహిళా పేరు మీద రేషన్ దుకాణం నడుపుతున్నారని వెంటనే ఈ రేషన్ దుకాణం రద్దు చేసి, నోటిఫికేషన్ ద్వారా గ్రామం లోని అర్హులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సడుగు సిద్దారములు, స్వామి, నవీన్, నర్సింలు ఉన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలంటే
అక్రమ అరెస్టులా..?



దోమకొండలో మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

- నిర్బంధాలు, అరెస్టులు ఉద్యమాలను ఆపలేవ్
- ముందస్తు అరెస్టులను ఖండించిన సీఐటీయూ
- చలో హైదరాబాద్ తరలకుండా సీఐటీయూ నాయకులు, ఆశాలు, జీపీ కార్మికులు ముందస్తు అరెస్టు, హౌజ్ అరెస్టు

నవతెలంగాణ-విలేకరులబృందం

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు పరచాలని, ఆశా కార్మికులు పారితోషికాలు వద్దు కనీస వేతనాలు ఇవ్వాలని, జాబ్ చార్ట్ విడుదల చేయాలని, సంబంధం లేని పనులు చేయించరాదని, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశాలు, గ్రామపంచాయతీ కార్మికులు సీఐటీయూ పిలుపు మేరకు మంగళవారం చలో హైదరాబాద్ వెళుతుండగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఐటీయూ నాయకులను, ఆశాలను, గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. నిజామాబాద్‌లో నాయకులకు నోటీసులు అందజేసి సోమవారం రాత్రి 10 గంటల నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు హౌజ్ అరెస్ట్ చేశారు. అదే విధంగా కామారెడ్డి జిల్లాలో పలువురు నాయకులను, కార్మికులను అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. ముందస్తు అరెస్టును సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు ఖండించారు. నిర్బంధాలు, అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన కార్మికులు ఆ పార్టీని గద్దె దింపి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కడితే.. కొత్త ప్రభుత్వం సైతం అదే పద్ధతితో వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం స్కీములన్నిటిని ప్రైవేటీకరించడానికి స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దానికి వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వకుండా, బిజెపి అడుగులోనే కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని వారు విమర్శించారు.

కంఠేశ్వర్ :

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్‌తో పాటు సీపీఐ(ఎం) కార్యదర్శి రమేశ్‌బాబు ఇండ్లకు సోమవారం రాత్రి పోలీసులువచ్చి నోటీసు అందజేసి హౌజ్ అరెస్ట్ చేశారు. ఆశ, గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అర్ధరాత్రి కార్మికుల ఇళ్లల్లో వెళ్లి నోటీసులు ఇచ్చుకుంటూ ధర్నాలకు వెళ్లొద్దు పర్మిషన్ లేదని సంతకాలు తీసుకుంటూ బెదిరి ఒక్కరోజు ముందే సిఐటియు నాయకత్వానికి కార్మికులకు అక్రమ అరెస్టులు పాల్పడడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మండిపడ్డారు. అరెస్ట్ అయిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు, రామ్మోహన్‌రావు, ఈవీఎల్ నారాయణ, లక్ష్మీ, సువర్ణ, సబిత, లావణ్య, కవిత, అశోక్, గంగారం, శ్రీకాంతు, రాజేశ్వరి, సాహిర పర్వీన్, సుమా, అనుస రాజ్యలక్ష్మి కౌసర్ ఆసియా తదితరులను అరెస్టు చేశారు.

ఎలాంటి సంబంధం లేని కార్యక్రమాలలో పాల్గొనని మున్సిపల్ ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట మున్సిపల్ కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి విధులకు ఆటంకం కల్పించకూడదని కోరారు.

తీవ్రంగా ఖండిస్తున్నాం : సీఐటీయూ

కామారెడ్డి : కామారెడ్డిలో సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సిములు, నాయకులు రాజనర్సు తదితరులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కుతరలించారు. కార్మికులను వెళ్లకుండా బస్సులను తనిఖీ చేయడం, రైళ్లను తనిఖీ చేయడం , ప్రైవేట్ వాహనాల్లో కూడా వెళ్లకుండా నిర్బంధించడం సరికాదని అన్నారు. కామారెడ్డి టౌన్ , వన్ టౌన్ రూరల్ , అన్ని పోలీస్ స్టేషన్లో వందలాది మంది ఆశాలను గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులను అరెస్టులు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.

దోమకొండ : సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమనికి వెళుతున్నా దోమకొండ మండలంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులను ఆశ వర్కర్లను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించినట్టు సీఐటీయూ జిల్లా నాయకులు నాగారపు ఎల్లయ్య తెలిపారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపాలేరు

కామారెడ్డి : ధర్నాకు వెళ్లుతున్న గ్రామ పంచాయతీ కార్మికులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్‌గౌడ్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీ కార్మికులకు, ఆశాలకు ఇచ్చిన హామీ మేరకు పరిష్కరించాలని లేకపోతే పోరాటాలు ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు.

వర్ని : పోలీసుల అక్రమ నిర్బంధాలతో కార్మికుల పోరాటాలు ఆపలేరని సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ అన్నారు. ఆశా, గ్రామపంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టును ఖండించారు. నాయకులకు నోటీసులు ఇవ్వడం హక్కులపై గొడ్డలివేటు అని మండిపడ్డారు.

బోధన్ : బోధన్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్‌తో పాటు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యేషాల గంగాధర్ , తెలంగాణ గ్రామ పంచాయత్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు బోధన్ మండల అధ్యక్షులు గోవింద్ సాగర్ ఉన్నారు.



సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్‌కు నోటీసు ఇస్తున్న పోలీసులు



-సంబంధంలేని కార్మికుల అరెస్టు పట్ల రమేశ్‌బాబు ఆధ్వర్యంలో టౌన్ ఎదుట నిరసన



బోధన్: సిఐటియు నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



-వర్నిలో..



కామారెడ్డి: మాట్లాడుతున్న చంద్రశేఖర్

సౌత్ క్యాంపస్‌లో జాబ్ మేళా

- పలువురు విద్యార్థుల ఎంపిక



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బిటిఎస్ వద్ద ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో మంగళవారం జియో ఇన్ఫర్మేటిక్ విభాగం సంయుక్తంగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జియో ఇన్ఫర్మేటిక్ టెక్నాలజీ లిమిటెడ్ హైదరాబాద్ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 35 మంది రిజిస్టర్ చేసుకోగా అందులో ముఖాముఖి పరీక్షలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది జియో ఇన్ఫర్మేటిక్ విద్యార్థులు ఎంపికయ్యారు. అనంతరం క్యాంపస్ ట్రైనింగ్, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ రానున్న రోజులలో ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలకు అత్యధిక డిమాండ్ ఉన్న కారణంగా క్యాంపస్ లో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు క్యాంపస్ లో నిర్వహించనున్నట్టు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉజ్వల భవిష్యత్తు కొరకు పాటుపడాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు రిజిస్టర్ ఆచార్య యాదగిరి, ప్రిన్సిపాల్ ఆర్ సుధాకర్ గౌడ్, జియో ఇన్ఫర్మేటిక్ డాక్టర్ కవితా తురస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ ప్రతిజ్ఞ, నారాయణ, సబితా, తదితరులు పాల్గొన్నారు.

అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు నీటిని కామారెడ్డికి తరలించొద్దు

- జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం
  అడ్లూర్ ఎల్లారెడ్డి రైతులు



జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న రైతులు

నవతెలంగాణ-కామారెడ్డి

అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు నీటిని కామారెడ్డికి తీసుకునే ప్రయత్నం మానుకోవాలని రైతులు మంగళవారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు నీటిని కామారెడ్డి కి తీసుకునే ప్రయత్నాన్ని మానుకోవాలని కోరుతూ అల్లూరు ఎల్లారెడ్డి రైతులు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ తాము ఈ చెరువుపై ఎన్నో సంవత్సరాలు ఆధారపడి పంటలు వేసుకుంటున్నామని అలాంటి నీటిలో నుండి 30 శాతం నీటిని పట్టణ తాగునీటి కోసం మళ్లిస్తే తమ పరిస్థితి ఏమిటన్నారు. ప్రస్తుత 30 శాతం అని ఆ తర్వాత ఇంకా ఎక్కువ నీరు అవసర పడుతుందని 50 శాతం తీసుకుంటే తమ పంట పొలాలు బీడు భూములుగా మారుతాయి అన్నారు. ఇప్పటికైనా అధికారులు కామారెడ్డి మున్సిపల్ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే విధంగా చూడాలని అధికారులను కోరుతున్నామన్నారు.

అర్హులైన రైతులకు
రుణమాఫీ ప్రయోజనం చేకూర్చాలి

- చెక్కుల పంపిణీలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- సమస్యలు ఉంటే 7288894554, 7288894557 నెంబర్లకు సంప్రదించాలని సూచన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

అర్హులైన రైతులకు రుణమాఫీ ప్రయోజనాలు కల్పించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ-2024 మలివిడత నిధుల విడుదల కార్యక్రమం మంగళవారం కలెక్టరేట్‌లో అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయం ఆవరణ నుండి మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి రుణమాఫీ నిధులను విడుదల చేశారు. కాగా నిజామాబాద్, కామారెడ్డిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిస్ సాంగ్వాన్ అధ్యక్షతన రైతులకు చెక్కులు అందజేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతు వేదికల్లో ఈ కార్యక్రమం కొనసాగింది.



నిజామాబాద్ సిటీ: మాట్లాడుతున్న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



కామారెడ్డి: చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్

నిజామాబాద్ సిటీ : రైతులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ ద్వారా జిల్లాలో మొదటి విడతలో 44469 మంది రైతు కుటుంబాలకు రూ. 225 కోట్ల మేర లబ్ది చేకూర్చగా, మలివిడతలో 22868 మంది రైతు కుటుంబాలకు రూ. 210 కోట్ల నిధులను వారి ఖాతాలలో ప్రభుత్వం జమ చేసిందని కలెక్టర్ వివరించారు. తొలివిడత మాఫీకి సంబంధించి 517 ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. సహాయక కేంద్రాన్ని సంప్రదించేందుకు వీలుపడని రైతులు నేరుగా 7288894557, 7288894554 నెంబర్లకు ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చవాన్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : జిల్లాలో మొదటి విడతలో 49540 మంది రైతు కుటుంబాలకు రూ. 231 కోట్ల మేర లబ్ది చేకూర్చగా, మలివిడతలో 24816 మంది రైతు కుటుంబాలకు రూ. 211 కోట్ల నిధులను వారి ఖాతాలలో ప్రభుత్వం జమ చేసిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్, రవికాంత్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, బ్యాంకర్లు, సహకార సంఘాల చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు

చెస్ బాక్సింగ్ పోటీల్లో
జిల్లాకు గోల్డ్ మెడల్స్‌పంట

నవతెలంగాణ-పిట్లం/నసురుల్లాబాద్

చెస్ బాక్సింగ్ పోటీలలో కామారెడ్డి జిల్లాకు భారీగా గోల్డ్ మెడల్స్ వచ్చాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కత్తా, కుదిరాం, అనుశీలన్ కేంద్రంలో 26 జులై నుంచి 28 వరకు నిర్వహించిన 2వ ఆసియా చెస్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్, ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ చెస్ బాక్సింగ్ 2024లో జరిగిన పోటీలలో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించిన సీనియర్ మహిళా విభాగంలో మండల కేంద్రానికి చెందిన క్రీడాకారిణి వరల్డ్ ఛాంపియన్ షిప్ తక్కడ్‌పల్లి ప్రతిభ 5 గోల్డ్ మెడల్స్ సాధించింది. సబ్ జూనియర్ విభాగంలో బాన్సువాడకు చెందిన రుశాంక్‌రెడ్డి 2గోల్డ్ మెడల్స్ సాధించారు. కాగా సీనియర్ పురుషుల విభాగంలో మండల కేంద్రానికి చెందిన తక్కడ్‌పల్లి విజయ్ రాఘవేంద్రరావు 2 సిల్వర్ మెడల్స్ సాధించారు. రుశాంక్ రెడ్డి, విజయ్ రాఘవేంద్రరావు విజేతలకు ప్రపంచ చెస్ బాక్సింగ్ అండ్ తెలంగాణ రాష్ట్ర ఏకైక యాంగెస్ట్ సర్టిఫైడ్ కోచ్ తక్కడపల్లి ప్రతిభ శిక్షణ నిచ్చారు. దీంతో తల్లిదండ్రులు శ్యామల నర్సింగ్ రావు తమ పిల్లలు ఒకరు దేశానికి చేస్ బాక్సింగ్ కోచ్‌గా రాణించి గోల్డ్ మెడల్స్ సాధించడం, మరొకరు సిల్వర్ మెడల్స్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

పోచారం మనువడికి పలువురి అభినందనలు



గోల్డ్ మెడల్స్‌తో జిల్లా క్రీడాకారులు

బాన్సువాడ (నసురుల్లాబాద్): బాన్సువాడ నియోజకవర్గ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మనుమడు పోచారం రుషాంక్‌రెడ్డికి కలకత్తాలో సోమవారం జరిగిన 2వ ఆసియా చెస్ బాక్సింగ్ చాంపియన్ షిప్, ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ చెస్ బాక్సింగ్ 2024లో సబ్ జూనియర్ ఫిట్ చెస్ బాక్సింగ్‌లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. పోచారం రుషాంక్‌రెడ్డికి బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. కలకత్తాలోని ఖుదీరామ్ అనుశీలన్ కేంద్రంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పోచారం రుషాంక్‌రెడ్డి కేరళకు చెందిన క్రీడాకారునిపై విజయం సాధించి బంగారు స్వర్ణ పతకం సాధించారు.

మరుగుదొడ్ల సమస్య తీర్చండి

- ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ అంకిత్
- నవతెలంగాణ కథనం నేపథ్యంలో పర్యటనపై ప్రాధాన్యత

నవతెలంగాణ-బాల్కొండ

ఉర్దూ మీడియం పాఠశాలలో మరుగుదొడ్ల సమస్య తీర్చాలని అధికారులను అడిషనల్ కలెక్టర్ అంకింత్ సూచించారు. మంగళవారం అడిషనల్ కలెక్టర్ అంకిత్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించారు. నవతెలంగాణ దినపత్రికలో ఇటీవల "సర్కారు బడి ..సమస్యల ఒడి" అనే కథనం నేపథ్యంలో అడిషనల్ కలెక్టర్ పర్యటన పట్ల ప్రాధాన్యత సంతరించుకుంది.

పాఠశాల ఉపాధ్యాయులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు మూత్రశాలలు, మరుగుదొడ్ల సమస్యపై వారు అడిషనల్ కలెక్టర్‌కు తెలిపారు. పాఠశాల పక్కనే ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులతో అడిషనల్ కలెక్టర్ మాట్లాడి ఉర్దూ మీడియం పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేసేంతవరకు ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు కాలకృత్యాలు తీర్చుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమస్యపై మండల అధికారులు దృష్టి పెట్టాలని, అవసరమైతే ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులను కూడా మైనారిటీ పాఠశాలలో అదనపు గదిని కేటాయించాలని అడిషనల్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా జరిగిన పనులను పరిశీలించారు. మల్లన్న గుట్ట వద్ద, బస్సాపూర్‌లో ఉన్న సంపదవనాల కేంద్రాన్ని పరిశీలించి చెట్ల వివరాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఎంపీవో గంగా మోహన్, ఆర్ అండ్ బి ఎఈ వినీత్, ట్రాన్స్కో ఎ ఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, ఏపీఎం గంగాధర్, టిఏలు ధనుంజయ్, రవీందర్ పాల్గొన్నారు.

తిథి భోజనం ప్రారంభం


తిథి భోజనం ప్రారంభిస్తున్న డీఈవో

నవతెలంగాణ -మోపాల్

మండలంలోని బోర్గాం (పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో తిథి భోజనం ప్రారంభం మంగళవారం ప్రారంభించారు. పాఠశాల స్థానిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్ 800 మంది విద్యార్థులకు అరటి పండ్లును డీఈవో దుర్గాప్రసాద్ చేతుల మీదగా అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శంకర్ మాట్లాడుతూ.. ఏదైనా సంతోష సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లో పోషక విలువలు కలిగిన పదార్థాలను అందించడానికి తల్లి తండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, విద్యాభిమానులు ముందుకు రావాలని కోరారు. పండ్లు పంపిణీ చేసిన శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి అప్లికేషన్‌ను రిజిస్టర్‌లో నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ అంకిత్
- ప్రజాపాలన దరఖాస్తులు పరిశీలన


దరఖాస్తులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం అడిషనల్ కలెక్టర్ అంకిత్ సందర్శించారు. ప్రజాపాలన దరఖాస్తుల సవరణ రిజిస్టర్‌ను ఆయనకు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి అప్లికేషన్ యొక్క సమస్యను వివరంగా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఎడిట్ ఆప్షన్ అన్నింటికీ ఇవ్వాలని అధికారులు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యంగా చేసినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు ,,చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్, ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన అధికారులకు సన్మానం


బదిలీపై వెళ్లిన అధికారులను సన్మానిస్తున్న గ్రామ కార్యదర్శి

నవతెలంగాణ-రెంజల్

మండల పరిషత్ కార్యాలయంనుండి ఇటీవల బదిలీపై వెళ్లిన అధికారులకు గ్రామ కార్యదర్శి మంగళవారం సన్మానించారు. ఎంపీఓ గౌసొద్దీన్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి, ఆఫీస్ సబార్డినేట్ సురేష్, గ్రామ కార్యదర్శులు రోజా, గౌతమి, రెంజల్ గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ బి వెంకటగిరి బదిలీపై వెళ్లగా వారికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. గతంలో రెంజల్ ఎంపీడీవోగా పనిచేసి వెళ్లిన శంకర్ రంగారెడ్డి జిల్లాకు బదిలి కాగా ఆయనకు సైతం వారు ఘనంగా సన్మానం చేశారు. దీంతోపాటు నూతనంగా వచ్చిన ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంపీ ఓ రఫీ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ అన్వర్ హైమద్, జూనియర్ అసిస్టెంట్ సురేష్, గ్రామ కార్యదర్శి షీభలను కూడా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ గ్రామ కార్యదర్శిలు రాజేందర్ రావు, రాఘవేందర్ గౌడ్, జి శ్రీకాంత్, నవీన్, సునీల్ యాదవ్, సిహెచ్ సాయిలు, బి. రాణి, రజిని, శరత్ చంద్ర, రాజు, సాయిబాబా, బి.శివ కృష్ణ, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అధికారుల దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ నాయకులు

నవతెలంగాణ-సిరికొండ

అధికారుల నిర్లక్ష్యం వల్ల నష్టపోయిన సొసైటీ రైతులకు రుణమాఫీ వర్తింప చేయాలని, మంగళవారం మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయం ముందు నిర్లక్ష్యం వహించిన అధికారుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. సిరికొండ, తూంపల్లి సహకార సంఘాల్లో అధికారుల నిర్లక్ష్యంవల్ల రుణమాఫీ కాని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సొసైటీలో వడ్ల సేకరణ నుండి మొదలుకొని, రుణాలు ఇవ్వడం వరకు అవినీతి జరుగుతుంది అని ఎన్నిసార్లు చెప్పిన జిల్లా స్థాయి అధికారులు సరిగా స్పందించకపోవడంతో ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే ఇక్కడి అధికారులను సస్పెండ్ చేసి సొసైటీలో సక్రంగా పనులు జరిగే విధంగా జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రుణమాఫీ చేయకుంటే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకొని తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు దామోదర్, సాయరెడ్డి, మండల నాయకులు రమేష్, అశిస్, ప్రణీత్, రైతులు రాజన్న, భోజన్న, రవి, పద్మ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

మండల సమైక్య నూతన కార్యవర్గం ఎన్నిక


మాట్లాడుతున్న ఏపిఎం గంగారం

నవతెలంగాణ-ఆర్మూర్

మండల సమాఖ్య 17వ వార్షిక మహాసభ సమావేశం మండల ప్రజాపరిషత్ సమావేశ హాల్ నందు మంగళవారం నిర్వహించడం జరిగింది . 2023-2024 ఆర్థిక సంవత్సరం లావాదేవీలపై ఆమోదం, రాబోవు సంవస్సరం కొరకు ప్రణాళికలు తయారు చేశారు. మండల సమాఖ్యలో ఎన్నికలు నిర్వహించి నూతన పాలక వర్గంను ఎన్నుకున్నారని ఏపిఎం గంగారం తెలిపారు. అధ్యక్షురాలిగా మచ్చర్ల గ్రామానికి చెందిన స్పందన, కార్యదర్శి గా రాంపూర్ సౌందర్య కోశాధికారి గా చేపూరు గ్రామానికి చెందిన శైలజను ఎన్నుకున్నారు. ఈ కార్క్రమానికి జిల్లా డిపియం శ్రీనివాస్, గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, వీవోఏలు, సీసీలు, ఏపీయం, సిబివో ఆడిటర్ పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

అదృశ్యమైన వ్యక్తి శవమై తేలిన ఘటన నగరంలోని ఐదవ టౌన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నగరంలోని సాయి నగర్‌కు చెందిన అరిగెల గంగారం(65) ఆదివారం నగరంలో ఊర పండగ సందర్భంగా సాయంత్రం సమయంలో బయటకుకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళాడు. రాత్రి అయిన తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ ఆచూకీ కోసం కుటుంబీకులు వెతికారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో వర్షం నీటితో నిండిన కుంటలో ఆయన మృతదేహాన్ని స్థానికులు గుర్తించి మంగళవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

కేంద్ర ప్రభుత్వానికి ప్రజాసమస్యలు పట్టట్లే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-ఆర్మూర్

కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు అన్నారు. మతోన్మాదం ప్రజలపై ప్రభావం అంశంపై పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించగా.. రమేష్‌బాబు మాట్లాడారు. దేశంలో మతోన్మాదం ప్రభావం బాగా పెరిగిందని సమస్యలు గాలికి వదిలేసి మతాన్ని మతోన్మాదముగా ప్రేరేపిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కేవలం అధికారం కోసం మతాన్ని అడ్డుపెట్టుకునే ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం చేయకపోగా మద్దతు గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంటులో పెట్టాలని గత సంవత్సర క్రితం రైతాంగం మూడు సాగు చట్టాలను వ్యతిరేకిస్తూ 13 నెలల పాటు రైతులు ఏకతాటిగా ఆందోళన నిర్వహించి మోడీ మెడలు వంచారని అన్నారు. ఉత్తర భారత దేశంలో బిజెపికి వ్యతిరేక పవనాలు



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

వీచినప్పటికీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో రైతాంగానికి మద్దతు ధర చట్టాన్ని పార్లమెంటులో పెట్టకుండా కాలయాపన చేస్తుందని అన్నారు.

జిల్లా నుంచి ఎంపీగా ధర్మపురి అరవింద్ ఎన్నికల్లో గెలిపించినప్పటికీ మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో పసుపు బోర్డు ఊసే లేదని అన్నారు. కేంద్రం ప్రధానంగా రాముడి పేరుతో రాజకీయం చేయాలని చూస్తుందని, కానీ అయోధ్యలో రాముడి విగ్రహం ప్రతిష్ఠాపించిన నియోజకవర్గంలో బీజేపీని అక్కడి వారు ఓడించారని గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ధరల సమస్యలపై చర్చించకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను సవరిస్తూ.. మతం పేరుతో అధికారాన్ని అంటిపెట్టుకోవాలని చూస్తే రాబోయే రోజుల్లో వామపక్షాలు ఐక్యతతో ప్రజలను చైతన్యవంతం చేసి పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్ది వెంకట రాములు, దేవారం, సూర్య శివాజీ, సిపిఐ నాయకులు ఆరేపల్లి సాయిలు, సీపీఐ(ఎం) డివిజన్ కమిటీ సభ్యులు కొండ గంగాధర్, తాడి ఎల్లయ్య, భూమేశ్వర్, బి రవి, విట్టల్, నవీన్ బై, రమేష్ అంబులెన్స్ రాజు, లాల్య నాయక్, కొంతాబాయి, సాయిలు కల్లుబాయి, హసీనా, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ముట్టడికి తరలిన సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు

- ఆందోళన ఉద్రిక్తం, అరెస్టులు

నవతెలంగాణ-బోధన్

సర్వ శిక్ష అభియాన్ లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం తక్షణమే క్రమబద్ధీకరించాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. అసెంబ్లీ ఎదుట ఆందోళన చేస్తున్న ఎస్-ఎస్ఏ ఉద్యోగులను పోలీసులు ఈడ్చుకు వెళ్లి అరెస్టులు చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న పిటిఐ, సిఆర్పీఏ, ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఐఈఆర్టి, కేజీబీవీ


ఆందోళనలో పాల్గొన్న ఉద్యోగులు

ఉద్యోగులను తక్షణమే మినిమం టైమ్ స్కిల్ అమలు చేస్తూ ఉద్యోగాలను క్రమబద్ధీక రించాలని వారు డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి చాలీచలనీ వేతనంతో పనిచేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సమ్మె చేసిన కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే మీ సమస్యలు పరిశీలిస్తానని హామీ ఇచ్చి నేడు విస్మరించారని అన్నారు. కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బోధన్, నిజామాబాద్ జిల్లా నుండి వందల మంది ఉద్యోగులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్లారు.

డబుల్ ఇండ్లను తక్షణమే లబ్ధిదారులకు అందించాలి

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తక్షణమే లబ్ధిదారులకు మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిరుపేద లబ్ధిదారులకు అందించాలని కోరారు. లేదంటే దాదాపు 446 ఇండ్లు కోట్ల రూపాయలు వెచ్చించి కట్టిన ఇండ్లు శిథిలావస్థకి చేరే ప్రమాదం ఉందన్నారు. గతంలో పేద ప్రజలు నిర్మించుకున్న డబుల్ బెడ్ రూం, హౌసింగ్ రెండో విడత బిల్లులు రాక పేద ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. వారికి రావలసిన రెండో విడత హౌసింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మనేటరింగ్ కమిటీ మెంబెర్ రామ కృష్ణ , కార్మిక విభాగం అధ్యక్షులు నాగుల రవిశంకర్ గౌడ్, యువజన నాయకులు జక్క సంజీవ్ పాటిల్ పాల్గొన్నారు.

వంజరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ఎస్‌టీ రిజర్వేషన్ రిసోలింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- పోతనకర్ లక్ష్మి నారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్


కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు

హైదరాబాద్ లో ని తార్నాక లో గల రాష్ట్ర వంజరి సంఘ కార్యాలయం లో వంజరి కులసభ్యులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో వంజరి సంఘ ఎస్‌టీ రిజర్వేషన్ రిసోలింగ్ రాష్ట్ర ప్రధాన కారదర్శి పోతనకర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వంజరి కులస్తులను చిన్న చూపు చూస్తుంది అన్నారు. ఆనాడు జలగం వెంకట్రావు వంజరి కులస్తులను ఎస్‌టీ జాబితాలో చేర్చిందని తెలిపారు. తరువాత చెన్నారెడ్డి ప్రభుత్వం ఎస్‌టీ జాబితా నుంచి తొలగించినట్టు జీవో విడుదల చేశారని అన్నారు. అప్పటి నుంచి ఎస్‌టీలో చేర్పించాలని పోరాటం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ వంజరులను ఎస్‌టీలో చేర్పించాలని, అదే విదంగా వంజరి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వంజరి హక్కులను కాపాడి న్యాయం చేయాలని అన్నారు. లేకుంటే కుల సోదరులతో పోరాటం చేస్తామని, త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు కాలేరు విశ్వనాథం, ముస్కెరి రవీందర్, మాస్టర్ శంకర్,బానకర్ కృష్ణాజి, కరిపే మధు సుదన్, అమందు విజయ్, టెంట్ హౌస్ శ్రీనివాస్ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా టీజీవీపీ 12వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ విద్యార్థి పరిషత్ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం బోధన్ పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గ్రామంలో విద్యార్థి సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ టీజీవిపి జెండాను ఎగరవేశారు. అనంతరం మధుమలాంచ హైస్కూల్ విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శశిధర్ , నిఖిల్ , శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మగ్గిడి పాఠశాలలో స్పోర్ట్స్ కిట్ అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మగ్గిడి గ్రామ రాష్ట్ర ఆదర్శ రైతు నలిమెల చిన్నారెడ్డి గ్రామ వాలీబాల్ సీనియర్ క్రీడాకారిణీలకు 12 జతల స్పోర్ట్స్ కిట్ మంగళవారం స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, ఆదర్శ యూత్ సభ్యుడు సుమన్, వ్యాయామ ఉపాధ్యాయుడు మధు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా భూరెడ్డి గంగారెడ్డి

నవతెలంగాణ-భీంగల్ రూరల్


నియామకపత్రం అందజేస్తున్న అధికారి

మండలంలోని ముచ్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా భూరెడ్డి గంగారెడ్డి ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షుడి పదవి కోసం ఎన్నికలు, ఎన్నికల అధికారి శ్రీ మోరపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బూరెడ్డి గంగారెడ్డి సంఘ పాలక వర్గ సభ్యులు ఉపాధ్యకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బంగ్లా దేవేందర్, సంఘం పాలక వర్గం సభ్యులు భూరెడ్డి రాజన్న, బొమ్మెన సాయి కుమార్, తెడ్డు లావణ్య అశోక్, కైరి లక్ష్మి దశాగౌడ్, ఇదాపు శ్రీనివాస్, ఒడ్యాల లక్ష్మన్, గాండ్ల పెద్ద బాలయ్య, బంగ్లా లక్ష్మి నర్సగౌడ్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సంఘ ఉపాధ్యక్షుడి గా ఏకగ్రీవంగా ఎన్నికైన బురెడ్డి గంగారెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు బురెడ్డి సంతోషం, కొరడి రాజు, బురెడ్డి రాము, దశ గౌడ్, కార్యకర్తలు, గ్రామ రైతులు శుభాకాంక్షలు తెలిపారు

మాట ఇచ్చినం.. నిలబెట్టుకుంటున్నాం

- రైతురుణమాఫీ సంబరాల్లో కాంగ్రెస్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ఏడపల్లి/సిరికొండ/ముప్కాల్/రెజంల్/బాల్కొండ

మాట ఇచ్చినం.. నిలబెట్టుకుంటున్నామని, ఏకకాలంలో రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని పీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడిత లక్ష యాభై వేల రుణమాఫీ చేసిన సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో బాస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడారు. రెండో విడతలో దాదాపు 6లక్షల 40 వేల మందికి లక్షన్నర చొప్పున 6190 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయి రుణమాఫీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వక పోగా, వరేస్తే ఉరి అని రైతుల జీవితాలతో ఆటలకు ఆడుకున్న చరిత్ర కేసీఆర్‌ది అన్నారు. దేశంలో నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచేట్లు బిజెపి పాలన సాగుతుందన్నారు. దేశంలో రైతులకు, నిరుద్యోగులకు గాని మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీనే అన్నారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగేలా ప్రవీణ్, డిసిసి కార్యదర్శి తక్కురి దేవేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లాకొండ రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుచ్చి మల్లయ్య, గోపిడీ లింగారెడ్డి, ఉట్నూర్ ప్రదీప్, సింగిరెడ్డి శేఖర్, రేవతి గంగాధర్, కుందేటి శ్రీనివాస్, శ్రీరాముల మురళి, పూజారి శేఖర్, జగదీష్, ఏనుగు మనోహర్, సృజన్, గణేష్, మోహన్ నాయక్, శైలెందర్, హన్మాండ్లు, అజర్, రంజిత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎడపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంగా చేయడంతో రైతు గాండ్ల గంగాధర్ సంతోషం వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణమాఫీ ఏక కాలంగా మాకు చేయడం రైతన్నలకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామానికి చెందిన గాండ్ల గంగాధర్ అనే రైతుకు రెండవ విడత రుణమాఫీలో భాగంగా రుణమాఫీ అయినట్లు ఎడపల్లి మండలం వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండు లక్షల రూపాయల చెక్కును అందుకున్నారు. గత ప్రభుత్వంలో కానీ రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతన్నలకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు మాఫీ కావడం గర్వించదగ్గ విషయమని రైతు గాండ్ల గంగాధర్ వర్షం చేశారు. ఈసందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతన్నలు రైతు గాండ్ల గంగాధర్‌ను అభినందించారు.


కమ్మర్‌పల్లి: సీఎం చిత్ర పాలానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఎడపల్లి: సీఎం చేతులమీదుగా చెక్కు అందుకుటున్న రైతు

సిరికొండ: మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులకు ఉన్న సందేశాలు, రైతులతో ముఖాముఖి చర్చలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత ఒక లక్ష యాభై వేల వరకు రైతులకు రుణమాఫీ చేసింది. కానీ చాలావరకు రైతులకు రుణమాఫీ జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెంజల్: మండల కేంద్రంలోని రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన రెండో విడత రుణమాఫీపై ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని రైతులు వీక్షించారు. అర్హత కలిగిన రైతులకు రుణమాఫీ వర్తించకపోయినట్లయితే స్థానిక వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నట్లు వారు తెలిపారు.

కమ్మర్‌పల్లి: మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం రెండవ విడత రైతు రుణమాఫీ సంబరాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండవ విడత రైతు రుణమాఫీ రూ.లక్షన్నర లోపు పంట రుణం వున్న రైతుల ఖాతాలో డబ్బులు విడుదల చేసే కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలంలోని రుణమాఫీ లబ్దిదారులు, అధికారులు వీక్షించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ చింత రాజ శ్రీనివాస్, ఏఈఓలు రమేష్, సాయిరాం, పద్మ, లబ్ధి పొందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముప్కాల్: రూ.ఒక లక్ష యాభై వేల రూపాయల రుణమాఫీ నేరుగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం ద్వారా మంగళవారంకాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్కాల్ రైతు వేదిక ఆవరణ'లో సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్ వీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనలను తెలుసుకుంటూ కాన్ఫరెన్స్ ద్వారా రైతులు తమ హావభావాలను వెలిబుచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, జైడి రవి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, ముస్కు మోహన్ రెడ్డి, వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్, కొమ్ముల శ్రీనివాస్, ఏలేటి విజయ్, మల్లారెడ్డి, ఏట్టెం మహేష్, జక్క గంగాధర్, రాజ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు ఏంఏవో రాజ్ కుమార్, ఏఈవోలు నిషికాంత్, అరుణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతులకు రెండో విడత రూ.1.50 లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షుడు జావిద్, టౌన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ యునుస్, విక్కీ, రవీందర్ గౌడ్, మేక సతీష్, అశోక్, ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన జీపీ కార్మికులు

నవతెలంగాణ-జుక్కల్

పెండింగ్ సమస్యలతో పాటు ఇతర సమస్యలు కూడా పరిష్కరించాలని కోరుతు రాష్ట్ర, జిల్లా సిఐటీయూ పిలుపు మేరకు జిల్లా సిఐటీయూ కమిటీ సభ్యుడు సురేష్ గొండ ఆధ్వర్యంలో మండలంలోని ముప్పై జీపీలలో పనులు చేస్తున్న కార్మికులతో కలిసి వాహనాలలో మంగళవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. చలో హైద్రాబాద్‌కు తరలి వెళ్లిన వారిలో మండల అద్యక్షుడు జాదవ్ వీరయ్య, వివిధ జీపీల సఫాయి కార్మీకులు, తదితరులు పాల్గొన్నారు.


సురేశ్‌గొండ ఆధ్వర్యంలో తరలిన కార్మికులు

గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బిటిఎస్ వద్ద గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై సాయి కుమార్ మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాళాల ప్రకారం అదిలాబాద్ జిల్లాకు చెందిన సకర్ వాల్ హరి సింగ్‌తో బిబిపేట్ మండలానికి చెందిన రోహిత్ గౌడ్, వంశీకి గతంలో పరిచయం ఉన్న కారణంగా ముగ్గురు కలిసి బిటిఎస్ వద్ద గంజాయి క్రయవిక్రయాలు జరుగుతున్న సమాచారం మేరకు పోలీసులు మాటు వేసి ముగ్గురిని అరెస్టు చేశారు. ముగ్గురి వద్ద రూ.3375 విలువ గల 145 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన వారిని కోర్టులో హాజరు పరిచి 14రోజులు జ్యూడిషియల్ కస్టడీకి నిజామాబాద్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

స్కూళ్లల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని ఆరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని, వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ హిమబిందుకు వినతిపత్రం అందజేశారు. జుక్కల్ మండలం లోని అన్ని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల లో ఉపాధ్యాయుల మార్పిడి లో భాగంగా జుక్కల్ మండలం లోని జుక్కల్,(ఇంగ్లీష్ -4, గణితం -1, భౌతిక శాస్త్రం -1, జీవశాస్త్రం -1, హింది -1, సాంఘిక శాస్త్రం -2) పెద్ద ఎడ్గి (తెలుగు -1, ఇంగ్లీష్ -1, భౌతిక శాస్త్రం -1, సాంఘిక శాస్త్రం -1, పీడీ-1) ,ఖండేబలూర్, హంగార్గ (గణితం -1, ఇంగ్లీష్ -1, తెలుగు -1) కౌలాస్ (ఇంగ్లీష్ -1) ఖండేబాల్లూర్ (గణితం -1, భౌతిక శాస్త్రం -1)గాల గ్రామం లో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో ఉపాధ్యాయలు లేరు అని అధికారులు లేరని తెలిపారు. మంగళవారం కొంత మంది ఉపాధ్యాయలను కేటాయించినట్టు అధికారులు చెప్పారని, మిగతా ఖాళీలను సైతం భర్తీ చేయాలని కోరారు. డీఎస్సీ ద్వారా ఎన్నిక అయిన ఉపాధ్యాయలు రావడానికి సమయం పడుతుందని, కావున అప్పటి వరకు విద్యార్థులు నష్ట పోకుండా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జుక్కల్ మండల అధ్యక్షులు షేక్, ఫిర్దోస్, మండల కమిటీ సభ్యులు జాబిర్, అక్షయ్, సునీల్ తదితరులు పాల్గున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బదిలీపై వెళ్తున్న ఎంపీవోకు సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎంపీఓ, ఇంచార్జ్ ఎంపీడీ వోగా బాధ్యతలు నిర్వహిం చిన ప్రవీణ్ కుమార్‌ను అలాగే బదిలీపై వచ్చిన ఎంపీఓ రాజ్ కిరణ్‌రెడ్డిని రామేశ్వర్‌పల్లి వీడీసీ అధ్యక్షులు మద్ది సూర్యకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పోలిరెడ్డి, మాజీ విడిసి అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ విఏఎస్ అధ్యక్షులు రామ్‌రెడ్డి శాలువాతో మంగళవారం సన్మానించారు.


ఎంపీవోకు సన్మానం

ఎంపీఓకి ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు

మండలంలోని గాంధారి మండలం నుంచి బదిలీపై వచ్చిన ఎంపీఓ రాజ్ కిరణ్‌రెడ్డికి ఇంచార్జ్ ఎంపీడీవో బాధ్యతలు మంగళవారం అప్పగించారు. అంతకుముందు విధులు నిర్వహించిన ఎంపీఓ, ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ బదిలీపై దోమకొండ మండలానికి వెళ్ళగా ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న రాజ్ కిరణ్ రెడ్డికి ఎంపీడీవో బాధ్యతలు చేపట్టారు.

బీసీ డిక్లరేషన్‌పై కాలయాపన సరికాదు

- బీసీమోర్చా ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-కామారెడ్డి

బీసీ డిక్లరేషన్ అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మంగళవారం బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి,కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మాదా స్వామి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట బాలరాజు, జిల్లా జనరల్ సెక్రెటరీ కాసర్ల రాజలింగం, టీ రమేష్ రావు, కామారెడ్డి పట్టణ ఓబిసి అధ్యక్షులు ఉప్పు లక్ష్మీపతి, జనరల్ సెక్రెటరీ నిట్టు రఘు, కామారెడ్డి రూరల్ ఓబీసీ అధ్యక్షులు పంపరి నర్సింలు, పట్టణ ఉపాధ్యక్షులు చిరంజీవి, రాజు, మహేందర్, జిల్లా పట్టణ, రూలర్ ఓబీసీ అన్ని మండలం అధ్యక్షులు, కార్యకర్తలు, ఓబీసీ పదధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు నాయకులు మంగళవారం తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే తన పై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, యువకులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తానని తెలిపారు.

నాణ్యమైన విద్యను అందించాలి

- ఎంపీఓ లక్ష్మికాంత్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని బేగంపూర్, కాస్లబాద్ గ్రామాలను ఎంపీఓ సందర్శించారు. వర్ష కాలం దృష్ట్యా పంచాయతి పరిధిలో ఉన్న మురికి కాలువలు చెత్త చెదరాలను తొలంగిచాలని పంచాయతీ కార్యదర్శి ఇంథల్ సింగ్‌ను ఆదేశించారు. శానిటేషన్ పనులను పరిశీలించారు. బేగంపూర్ తండా పాఠశాలను తనిఖీ చేసి నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలని ఉపాధ్యాయురాలు జ్యోతిను సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం కాస్లాబాద్‌లో మొక్కలు నాటి నీళ్ళు పోశారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓలక్ష్మి కాంత్ రెడ్డి, కార్యదర్శిలు ఇంథల్ సింగ్, జ్యోతి పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీవో

విచ్చలవిడిగా మద్యం దందా..?

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ మద్యం దందా కొనసాగుతుంది. ఒకవైపు గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అక్రమ మద్యం దందాను అరికట్టాలని, మద్యం విక్రయిస్తున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలు అందజేసిన ఫలితం శూన్యంగానే మారింది. గ్రామంలో మద్యం దందా యదేచ్ఛగా జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండ వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో గ్రామంలో లక్షల రూపాయలు వేలం పాట పాడి దక్కించుకోగా, ఈమధ్య కాలంలో గ్రామస్తులు వేలం వెయ్యవద్దని అసలు గ్రామంలో మద్యం విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని మండల జిల్లా అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉంది. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు యదేచ్ఛగా జరుగుతున్న బెల్ట్ షాపులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారా..? గ్రామ ప్రజల, ప్రజాప్రతి నిధుల మాటలు పట్టించుకోకుండా చూసి చూడనట్టు వ్యవహరించి వారి పని వారు చేసుకుంటూ పోతారా వేచి చూడాల్సి ఉంది.

బోనాల పండుగ


బోనాల పండుగలో మహిళలు, పురుషులు

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలో సాధు గూడెం మున్నూరు కాపు బెడ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాల పండుగ అంగరంగ వైభోగంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలను సుఖసంతోషాలతో ఉంచాలని, పాడి పంటలు అనుకూలంగా పండాలని సాధు గూడెం బేడ భక్తులు కోరుకున్నారు.

బోనాలు ఎత్తిన విద్యార్థులు


బోనాల పండుగలో విద్యార్థుల సందడి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

మండల కేంద్రంలోని శ్రీ వేంకట సాయి విద్యానికేతాన్ హైస్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాల ఉత్సవాలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా విద్యార్థినిలు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి బోనం ఎత్తుకుని పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులు పోతరాజు వేషధారణతో విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా మైలారం గ్రామ శివారులో ఉన్న కొచ్చేరీ మైసమ్మ ఆలయంకు వెళ్లి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం సిబ్బంది కలసి కొచ్చరీ మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివ కుమార్, సురేష్ కుమార్, సాయిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పెద్దలను

కోల్పోయిన వారికి చేయూత


నిత్యవసర సరుకులు అందజేస్తున్న సభ్యులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని దళిత వాడలో ఇటీవల అనారోగ్యంతో కుటుంబ పెద్దలను కోల్పోయిన గులాని సాయిలు, పత్తే పురం సాయిలు కుటుంబాలకు లైయన్స్ క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ కూతురు సాయి శ్రీ జన్మదిన వేడుకలలో భాగంగా బియ్యం, బట్టలు, నిత్యవసర సరుకులను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో లైయన్స్ క్లబ్ కార్యదర్శి వేణుగోపాల్, సభ్యులు, రాజ్‌కుమార్, వార్డు మెంబర్ గులాని ఎల్లయ్య, బక్క సత్యానందం, రాములు, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండ.. సీఎం సహాయనిధి

- ఎమ్మెల్యే పోచారం, ఆగ్రో చైర్మన్ కాసుల

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి ఆపద్బాంధవుడు అని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని ఉన్న 187 మంది బాధితులకు సీఎం సహాయనిధి, చికిత్స కొరకు మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పోచారం అందజేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని,ప్రాణ పాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం చికిత్స కొరకు ఈ రుణాలను అందజేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తు గాయపడిన బడుగు, బలహీన, మధ్యతరగతి, పేదల కొరకు కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ పాల్య విఠల్ పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న పోచారం, కాసుల బాల్‌రాజు

విద్యాప్రమాణాల పెంపుపై ఉపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ-భిక్కనూర్/లింగంపేట్

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండలంలోని ఉపాధ్యాయులకు ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాల పెంపుపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యా నోడల్ అధికారి శ్రీనాథ్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో ప్రస్తుత సంవత్సరం నవంబర్ మాసంలో నిర్వహించబోయే నేషనల్ అసెస్మెంట్ సర్వే (ఎన్ఎఎస్) గురించి అవగాహన కల్పించారు. 3వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో 6,9 తరగతి విద్యార్థులకు మాధ్యమిక, ఉన్నత స్థాయిలో సర్వే నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు అభ్యసన ఫలితాలు సాధించడానికి నిర్వహించవలసిన బోధన వ్యూహాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో శిక్షణ రిసోర్స్ పర్సన్స్ సురేందర్, గోపికృష్ణ, సంధ్య, జయరాం, భిక్కనూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రేఖ, మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : లింగంపేట్ మండలం కేంద్రంలో ని బాలురన్నత పాఠశాలలో మంగళవారం బాలు రమణ తో పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణ ఇచ్చినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌకత్ అలీ అన్నారు. బాలురు ఉన్నత పాఠశాలలో నాలుగు ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం 2024 సంవత్సరములు 3.6.9 తరగతులకు సంబంధించి ఉపాధ్యాయులకు పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని శిక్షణలో వివరించారు. ఈ సందర్భంగా తెలుగు ఇంగ్లీష్ గణితం పరిసరాల విజ్ఞానం రిసోర్స్ సబ్జెక్టుల బోధన గురించి వివరించారు. ఈ శిక్షణలో బి రాములు, దామోదర్, రాములు, మాధురి పాల్గొని ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బాలికలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్తవేయొద్దు

నవతెలంగాణ-లింగంపేట్


రోడ్లపై చెత వేయకుండా పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ సహకరించాలని అధికారులు సూచించారు. లింగంపేట్ మండల కేంద్రంలో మంగళవారం వ్యాపార కిరాణా దుకాణ యజమానులకు రోడ్లపై చెత్త వేయరాదని అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో వ్యాపార సముదాయాలు అధికంగా ఉండడంతో చెత్తచెదారాన్ని చెత్త ట్రాక్టర్‌లో వేయాలని అన్నారు. ప్రతి దుకాణ సముదాయ నిర్వహకులు చెత్తబుట్టను ఉపయోగించాలన్నారు. అనంతరం ప్రత్యేక అధికారి రాజు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు ఆస్పత్రిలో రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగాల వారిని పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామాల్లో జ్వరం సర్వే వివరాలను వెంటవెంటనే అందించాలని ఆయన అన్నారు. గ్రామ సమీపంలో ని పోలీస్ స్టేషన్ సమీపంలో గల నాగన్న గారి బాయిని సందర్శించారు ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హిమబిందు, ఎంపీడీవో నరేష్, ఎంపిఓ మలహరి, పంచాయతీరాజ్ గిరి, లింగంపేట్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


దుకాణాదారులకు సూచిస్తున్న అధికారులు

మహిళా శక్తి క్యాంటీన్‌లపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని మండల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం మహిళా శక్తి క్యాంటీన్‌లపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి మండల సమఖ్య అధ్యక్షురాలు శోభ అధ్యక్షతన నిర్వహించారు. ఎంటర్ ప్రైజెస్ గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిపిఎం రమేష్ బాబు, రవీందర్ రావు, డి.ఎం జి రాంచంద్ర గౌడ్, సిసిలు అబ్బులింగం రాములు, ఆంజనేయులు, క్రిష్ణాంజలి వివిధ గ్రామాల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారి

కూలిన ఇండ్లు పరిశీలన

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని కంఠాలీ గ్రామంలో ఇటీవల వర్షాలకు కూలిన ఇండ్లను తహసీల్దార్ హిమబిందు, ఆర్ఐ రామ్‌పటేల్‌తో కలిసి కూలీన ఇండ్లను మంగళవారం పరిశీలించారు. పాత ఇండ్లలలో నివాసం ఉండవద్దని, శిథిలావస్థలో ఉన్న భవనాలను ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకువెళ్లాలని ముందస్తు సూచనలు, సమాచారం ఇవ్వడంతో ప్రాణాప్రాయం తప్పినట్టు తెలిపారు. కంఠాలీ గ్రామములో ఆరు ఇండ్లు కూలీనవని నివేదికలు తయారు చేసి పంపిస్తామని, బాధితులకు తాత్కాలికంగా ప్లాస్టిక్ కవర్స్ అందజేసినట్టు తెలిపారు. నష్టపరిహారం రాగానే అందజేస్తామని తెలిపారు.

రైతు మాఫీతో రైతుకు ఎంతో మేలు

నవతెలంగాణ-రామారెడ్డి

రైతు మాఫీ వల్ల చిన్న సన్నకారు రైతులకు ఎంతగానో ఆర్థికంగా మేలు జరుగుతుందని మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడత రుణమాఫీ చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క కు, వ్యవసాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట చెప్తే మడిమే తిప్పదని పేర్కొన్నారు. రైతు ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతులకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చి, రైతు పక్షాన నిలుస్తుందని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

రెండో విడుత రుణమాఫీ పై మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో నాగిరెడ్డిపేట్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్షన్నర రుణమాఫీ కి సంబంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ రైతులు వీక్షించారు. కార్యక్రమంలో మండల రైతులతో పాటు నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మండల మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇమామ్, నాయకులు పర్వత రావు, వెంకటి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా ముండ్ల పొదలు

- పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు


రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన ముండ్ల చెట్లు

నవతెలంగాణ-జుక్కల్

రోడ్డుకు ఇరువైపుల ఏపుగా ముళ్ల కంపలు పెరిగిపోయి వాహన దారులు వెళ్ల లేని దుస్థితి నెలకొంది. మండలం లోని పెద్దగుల్లా రోడు విస్తరణ పనులు చిన్నగుల్ల వరకు పూర్తి చేశారు. రోడ్డును సగం వరకు వదిలేసి నాలుగేండ్లు అవుతుంది. ప్రస్తుతం రోడ్డు దయనీయస్థితిలో ఉంది. రోడ్డుకు ఇరువైపుల ఎపుగా ముళ్ల కంపలు పెరిగి ప్రమాదకరంగా మారాయి. రోడుపైన వేసిన సన్న కంకర వలన ద్విచక్ర వాహనాల దారులకు బండ్లు జారీ పడటం, టైర్లు దిగిపోవడంతో ఇబ్బందిగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

రెండవ విడత ఏకరూప దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని ఖండేబల్లూర్ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు రెండవ విడతలో భాగంగా డిఎల్పీవో నాగరాజ్, ఎంపీడీవో బి.శ్రీనీవాస్, ఐకేపీ ఏపీఎం సత్యనారాయణ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఐకేపీ ఆధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యులు శిక్షణ పొందిన వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒప్పందం ప్రకారం సుమారుగా నాలుగు వేలపై చిలుకు ఏకరూప దుస్తులు కుట్టేందుకు ఒప్పందం చేసుకొని పనులు చేపట్టి పూర్తి చేశారు. అనంతరం పాఠశాలలోని వంటశాలను సందర్శించి వంటకాలను శుభ్రతను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం మెను ప్రకారం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించలని, లేకుంటే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ సిసి అంజయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల అరెస్టు, విడుదల

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

రాష్ట్రవ్యాప్త ధర్నాకు బయలుదేరు తున్న గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మంగళవారం రోజు తలపెట్టిన గ్రామపంచాయతీ సిబ్బంది ధర్నాను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుందని నాగిరెడ్డిపేట్ కారోబార్ల అధ్యక్షులు నర్సింలు పేర్కొన్నారు. ఉదయాన్నే పోలీసులు అరెస్టు చేసి సొంత పూచికత్తుపై సాయంత్రం విడుదల చేసినట్లు తెలిపారు.


కార్మికుల ముందస్తు అరెస్టు

దోమలు, పాములు

- పారిశుధ్యం లోపించడంతో పట్టణవాసులకు ఇక్కట్లు


ఇండ్లముందు పెరిగిన పిచ్చి గడ్డి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో పరిసరాల్లో చెత్తాచెదారంతో పేరుకుపోయింది. దీంతో దోమలతో పాటు పాముల బెడదతో ఇక్కట్లు పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. 11వ వార్డు ఎస్సీ కాలనీలో ఇటీవల కురిసిన వర్షానికి మురికి కాలువలు, వీధుల్లోని సిసి రోడ్లకు ఇరువైపులా గడ్డి పిచ్చి మొక్కలు విచ్చలవిడిగా పెరిగి దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. పాములు సంచరిస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి కుళాయిల (నల్లల)వద్ద గడ్డి పెరిగి మురికి పేరుకుపోతుందని వాపోతున్నారు. వర్షాకాలం మొదలై రెండు 2 నెలలు గడిచిపోయిన కాలనీలో ఇప్పటివరకు మున్సిపల్ సిబ్బంది ఎటువంటి పారిశుద్ధ పనులు చేపట్టలేదని స్థానిక ప్రజలు అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిల చుట్టు తిరుగుతున్నారని ఆరోపిస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టి విపరీతమైన దోమల బెడదను తగ్గించి స్థానికులు అనారోగ్యం బారిన పడకుండా కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
బుధవారం | జులై 31, 2024 | www.navatelangana.com

అనుమతి ఇచ్చి అరెస్టు చేయడం సిగ్గుచేటు

- ఏఐటీయూసీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ధర్నా చేసుకొనుటకు ప్రభుత్వం అనుమతించి అరెస్టు చేయడం సిగ్గు చేటు అని, హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ధర్నా నిర్వహిస్తున్న స్వయంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకొని ఏర్పాట్లు చేసుకుంటున్న సందర్భంలో నిజామాబాద్ పోలీసులు సోమవారం రాత్రి 10 గంటల నుంచి నాయకుల ఇండ్ల మీదికి వచ్చి నోటీసులు ఇచ్చి రాత్రంతా గస్తీ కాస్తూ ఉదయం 5 గంటలకు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఏఐటీయూసీ జిల్లా కమిటీగా తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో హక్కులు అనుమతి తీసుకుని అడుగుతే ఇంతటి నిర్బంధాలు దుర్మార్గం, రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే వారి అక్రమ ట్రాన్స్‌ఫార్లను ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు 26 వేలకు పెంచాలని పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, అర్హులకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పాఠశాల రికార్డులు పరిశీలన

నవతెలంగాణ-రెంజల్



పాఠశాలను పరిశీలిస్తున్న అధికారి

మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను రెసిడెన్షియల్ కోఆర్డినేటర్ బషీర్ మంగళవారం పాఠశాలల సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ పాఠశాలలో 75శాతం మైనార్టీలు, మిగతా 25శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ క్రిస్టియన్లకు సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. మొదటిసారిగా ఈ పాఠశాలను సందర్శించిన ఆయన నిత్యవసర సరుకులతో పాటు బియ్యం తదితర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయురాలను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా, నాణ్యమైన విద్య బోధన అందించాలని ఆయన సూచించారు.

న్యాయం జరగకపోతే ఆందోళన చేస్తా

- జిల్లా కలెక్టర్, డిసిఓకు ఫిర్యాదు బాధిత రైతు ఫిర్యాదు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామానికి చెందిన మాల పెద్దులు అనే రైతుకు మొదటి విడతలో రుణమాఫీ కాలేదని మంగళవారం సదరు రైతు మాల పెద్దులు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు, డిసిఓ శ్రీనివాస్‌కు వేరువేరుగా ఫిర్యాదులు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తనకు న్యాయం జరిగేదాకా పోరాటం చేయక తప్పదని ఆయన అన్నారు. తన పేరున రూ.2లక్షల పైగా రుణం ఉన్నట్టు అధికారులు చూపెడుతున్నారని ఆయన తెలిపారు. అందుకే తనకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టీజీవీపీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ విద్యార్థి పరిషద్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద టీజీవీపీ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయుష్ బ్లడ్ బ్యాంకులో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. టీజీవీపీ విద్యార్థి సంఘం 2012 జూలై 30న ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ ఈ బ్లాక్‌లో పురుడు పోసుకుంది. మాలి దశ ఉద్యమంలో మా తెలంగాణ రాష్ట్రం మాకు కావాలని పోరాడింది. కొన్ని వందల కేసులు పెట్టిన వెనుకడుగు వెయ్యకుండా ముందుండి పోరాడి ప్రత్యేకరాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషిచ్చింది.2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన అనంతరం ప్రభుత్వం విద్యా అభివృద్ధిని పక్కన పెట్టిందన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులని చిన్నచూపు చూస్తుందని అన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయక పోతే ఉద్యమిస్తామిని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అనిరుద్రజ్, ప్రశాంత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చరణ్ వాళ్ళ నాన్న అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆయన అంత్యక్రియలోపాల్గొన్నారు. పార్థివదేహానికి పూలమాలలు వేసి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరన్నగుట్టలో అందుబాటులోకి 'స్వర్గరథం'

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్న గుట్ట గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వర్గ రథాన్ని తయారు చేయించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. సుమారు రెండు లక్షల 50వేల రూపాయల వ్యయంతో తయారు చేసినట్టు తెలిపారు. ఇది గ్రామస్తులందరికీ ఉపయోగపడేలా శ్మశానంలోని షెడ్ లో దీనిని భద్రపరిచినట్లు వారి పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపణీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే, రాష్ట్ర ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు చేతుల మీదుగా చందూర్ మండలానికి 26, వర్ని మండలానికి 20 సీఎం రిలీఫ్ చెక్కులను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో వర్ని మండల అధ్యక్షులు గిరి, సురేష్ బాబా, గోపాల్, చందూర్ మండల అధ్యక్షులు మూడ్ అంబర్ సింగ్, ప్యాక్స్ చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్, కర్లం సాయరెడ్డి, సత్యనారాయణ, మాజీ ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబద్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-బాల్కొండ

ఎలాంటి ఆంక్షలు విధించకుండా వెంటనే రెండు లక్షలు రుణమాఫీ చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు అంబటి నవీన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య పార్టీ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలని మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌కి మెమోరాండం ఇచ్చారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా రైతులకు రెండులక్షల రుణమాఫీ చేస్తానని నెలలు గడుస్తున్న ఇప్పటివరకు 20శాతం రుణమాఫీ చేయకుండా ఆంక్షలు పెడుతూ కాలయాపన చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కం శ్రీకాంత్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కీని గంగాధర్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రామన్ శివ, మండల నాయకులు గౌరు శివానంద్, రాంకిషన్, లింగన్న, వినోద్, సుమన్, లింగం, పిట్ల రాజేశ్వర్,బీజేపీ నాయకులు, తదితరులున్నారు.

నేటి బడ్జెట్‌పై సెమినార్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్యతరగతి వర్గంపై ఎలాంటి ప్రభావాన్ని చూపించనున్నదో తెలిపేందుకు ఈనెల 31న బుధవారం ఉదయం 11 గంటలకు మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ భవన్లో సెమినార్ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ కే.రామ్మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్‌కు ఇన్సూరెన్స్ ఉద్యోగుల జాతీయ నాయకులు కెవిఎస్ఎన్. రాజు హాజరవుతున్నారని పేర్కొన్నారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో మధ్యతరగతి రంగానికి సంబంధించిన వారు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పోలీసులమని చెప్పి సైబర్ మోసం

- రూ.95వేలు కాజేసిన నేరగాళ్లు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

పోలీసులమని చెప్పి సైబర్ నేరగాళ్ల డబ్బులు కాజేసినట్లు ఎస్ఐ తిరుపతి మంగళవారం తెలిపారు. మండలంలోని పడ్కల్ గ్రామానికి చెందిన వ్యక్తికి వాట్సాప్ మాధ్యమం ద్వారా గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి నేను పోలీసులమని నీ కొడుకుపై కేసు ఉంది.. మా ఆధీనంలో ఉన్నాడు.. మీరు డబ్బులు పంపితే మీ కొడుకుని వదిలేస్తామని బెదిరించారు. దీంతో ఆయన రూ.95వేలు వారికి ఫోన్‌పే ద్వారా పంపించారు. తర్వాత ఆయన కొడుకుకి ఫోన్ చేయగా తాను మోసపోయానని తెలుసుకొని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ.. ఎవరైనా పోలీస్ ఫోటోతో మేము పోలీసులమని చెప్పి వాట్సాప్ ద్వారా.. ఏ విధంగానైనా ఫోన్ చేసి మీకు సంబంధించిన వారు మా ఆధీనంలో ఉన్నారా.. లేదా అరెస్టు అయ్యారని చెప్పి డబ్బులు అడిగితే ఎవరు కూడా డబ్బులు పంపవద్దని అన్నారు.పోలీసులు ఎవరు కూడా డబ్బులు అడగరని, ఈ విషయంలోనూ మీకు తెలిసిన వారికి తెలపాలని చెప్పారు.

డయల్ 100కు ఫోన్‌చేసి సమయం వృథా చేస్తే చర్యలు :ఎస్ఐ..

కొందరు మద్యం తాగి, అనవసరంగా డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సేవలను దుర్వినియోగ పరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై తిరుపతి తెలిపారు. అత్యవసర పరిస్థితులలో పోలిసు సహాయం కొరకు మాత్రమే 100కి ఫోన్ చేసి వినియోగించుకోవాలని సూచించారు. ఆగస్టు 15 తర్వాత హెల్మెట్ లేకుండా నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ కమిషనర్ సూచించారని, కావున వాహనదారులకు హెచ్చరిక ఎవరైనా ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పనిసరి ధరించాలని తెలియజేశారు.

దుబాయ్‌లో ఉన్న నీ భర్తను వదలాలంటే 50 వేలు ఇవ్వాలి

- సైబర్ నేరగాళ్ల కాల్
- పోలీసులను ఆశ్రయించిన సదరు మహిళ

నవతెలంగాణ-ఏర్గట్ల



మాట్లాడుతున్న పోలీసులు

తడపాకల్ గ్రామానికి చెందిన ఓ మహిళకు సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి 50 వేలు డిమాండ్ చేశారు. లేదంటే దుబాయ్ లో ఉన్న నీ భర్తను చంపివేస్తామని అనడంతో భయపడి సదరు మహిళ పోలీసులను ఆశ్రయించింది. విషయం తెలుసుకున్న భీంగల్ సిఐ నవీన్, ఎస్సై మచ్చేంధర్ రెడ్డిలు ఆమె ఇంటికి వెళ్ళి బాధిత మహిళకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై మచ్చేంధర్ రెడ్డి మాట్లాడుతూ..సైబర్ నేరగాళ్ళు మండలంలోని దాదాపు అన్ని గ్రామాల ప్రజలకు ఫోన్లు చేసి వివిధ రకాలుగా భయభ్రాంతులకు గురిచేసి బెదిరిస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో పోలీసుల ఫోటోలు డీపీగా పెట్టుకొని భయపెట్టి డబ్బులు అడుగుతున్నారని తెలిపారు. ఇదో రకమైన సైబర్ నేరం అని ఈ విధంగా ఎవరైనా ఫేక్ కాల్ చేసి డబ్బులు అడిగితే ఇవ్వవద్దని, సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. ఒక వేళ భయపడి డబ్బులు పంపితే 1930 నంబర్ కు కాల్ చేస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు.

ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకు పోరాటం తప్పదు

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు టింకటి స్వామి

నవతెలంగాణ-ఎడపల్లి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎస్సీ వర్గీకరణ కొరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఎస్సీ మందకృష్ణ మాదిగ గత 30 ఏళ్ల నుంచి వర్గీకరణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో వర్గీకరణ చేయాలని ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణ చేయాలనే ఉద్దేశం లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు టింకటి స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని ఏఆర్‌పి క్యాంప్ గ్రామంలో చలో ఢిల్లీ మాదిగల మహా ధర్నా గోడ ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కొరకు, ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాడుతున్నప్పటికీ రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే ఎవరికి నష్టం ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జరగనున్న పార్లమెంటు సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆగస్టు 9న ఢిల్లీ మాదిగల మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాకేష్, విక్రమ్, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనం ధ్వంసం చేసిన వారిపై కేసు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని నాగేంద్ర నగర్ పల్లె ప్రకృతి వనంలో 1600 మొక్కలను ధ్వంసం చేసి, 3 లక్షల 50 వేల రూపాయల ప్రభుత్వ ఆస్తిని నష్టం చేసిన గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన కొందరి వ్యక్తులపై కేసు నమోదు చేశామని భీంగల్ సిఐ నవీన్, ఏర్గట్ల ఎస్సై మచ్చేంధర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని, ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఇందులోభాగంగా ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పోలీసులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్

నవతెలంగాణ-నవీపేట్

గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ సందర్భంగా సిఐటియు నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు, ఆశ వర్కర్లకు కనీస వేతనాలు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పించాలని కోరుతూ మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో నవీపేట్ పోలీసులు సిఐటియు నాయకులు నాయక్ వాడి శ్రీనివాస్, మేకల ఆంజనేయులను చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా నోటీసులు జారీ చేసి అడ్డుకోవడం సరికాదని అన్నారు. గత బి ఆర్ ఎస్ పాలకుల వలె కాంగ్రెస్ పాలకులు సైతం వ్యవహరిస్తే రానున్న ఎన్నికల్లో కార్మిక వర్గం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

సీఎం సాబ్.. అర్బన్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



సీఎంకు సమస్యల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

సిఎం సార్.. అర్బన్ అభివృద్ధికి నిధులు ఇవ్వండని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్నా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఛాంబర్‌లో రేవంత్‌రెడ్డిని కలిసి అర్బన్ నియోజకవర్గ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. అర్బన్‌లో రోడ్స్, డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉన్నాయని, నగరంలో తాగునీటి సమస్య స్టాంవాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర అంశాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డీతో చర్చించారు. ఎస్సిఎఫ్ ఫండ్ పది కోట్లు వెంటనే విడుదల చేయాలనీ ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఆత్రేయ పాఠశాలలో బోనాల సంబరాలు

నవతెలంగాణ-ఆర్మూర్



బోనాల పండుగను జరుపుకుంటున్న చిన్నారులు, ఉపాధ్యాయులు

పట్టణంలో జర్నలిస్టు కాలనీలోని ఆత్రేయ పాఠశాలలో ఘనంగా ఆషాడ మాస గ్రామదేవతల బోనాలు పండుగను ఘనంగా మంగళవారం నిర్వహించారు. చదువుతో పాటు ఆటపాటలు, సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు తెలియచేయడం, వాతావరణ మార్పుల ద్వారా వచ్చే అంటువ్యాధుల నివారణకు, ఈ పండుగలో వాడే వేప, నిమ్మ లాంటి ప్రకృతి మూలికల ప్రాధాన్యత వివరిస్తూ ప్రకృతితోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, వన సంరక్షణ ప్రాధాన్యతను చక్కగా వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మాధురి, ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు రాజేష్, వంశీ, విష్ణు, రాకేష్, ధనలక్ష్మి, స్వరూప, ప్రణీత, శివాని, రవళి, రజిత, భవాని, సాగరిక, నవ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో దోమల మందు పిచికారి

నవతెలంగాణ-వర్ని

మండల కేంద్రంలోని వడ్డేపల్లి కాలానిలో మజీద్ వద్ద పంచాయతీ కార్మికులు మంగళవారం దోమల మందు పిచికారి చేశారు. వాడ, వాడలో పొదలు లేకుండా, దోమలు నివాసం చేయకుండా శానిటేషన్ పనులను పంచాయతీ సెక్రటరీ సాయిలు చేయిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంను దృష్టిలో పెట్టుకొని సమస్యలు తెలిపిన వెంటనే స్పందిస్తూ పంచాయతీ సిబ్బంది పనులు చేపడుతున్నారు.

బైక్ పై నుంచి పడి సాటాపూర్ కార్యదర్శికి గాయాలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ బైక్‌పై నుండి పడి గాయపడ్డారు. ఆయన మంగళవారం ఉదయం నిజామాబాద్ నుంచి సాటాపూర్ వస్తున్న సమయంలో అశోక్ సాగర్ ప్రధాన గేటు దగ్గర కుక్క అడ్డు రావడంతో పడిపోయారు. ఆయన్ను వెంటనే ఆసుపత్రికి తరలించారు చేతులకు, తలకు గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు.

మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-ఆర్మూర్

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి విజిలెన్స్‌కి రాసిన ఫిర్యాదుపై వెంటనే ముఖ్యమంత్రి స్పందించి విచారణ వేగవంతం చేయాలని, అలాగే కాలం చెల్లిన బిఎస్-4 వాహనాల కొనుగోలుపై అక్రమ ఇంటి నెంబర్ల కేటాయింపులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పట్టణ పరిధిలోగల అసైన్డ్ భూములను గుర్తించే విధంగా ఆర్డీవోకు లేఖ రాయాలని మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. మున్సిపలో జరుగుతున్న అక్రమాల గురించి కలెక్టర్ విచారణ జరిపించలేకపోవడం సిగ్గుచేటని, జిల్లా కలెక్టర్ మున్సిపల్ ఆఫీసును కలెక్షన్ ఆఫీస్‌గా మార్చేశారని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే రద్దయిన ఇంటి నెంబర్లను రిజిస్ట్రేషన్ చేయకుండా మున్సిపల్ కమిషనర్ సబ్ రిజిస్టర్‌కు నివేదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ద్యాగ ఉదయ్ కిసాన్ మోర్చా నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, బీజేపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్, పట్టణ ఉపాధ్యక్షులు రాజేశ్వర్ ప్రకాష్, యువమోర్చా నాయకులు, ప్రశాంత్ ఉదయగౌడ్, భరత్ కుమార్, బాశెట్టి రాజ్‌కుమార్, దక్షిణామూర్తి విజయానంద్, తదితరులు పాల్గొన్నారు.

అసలు దోషిని పట్టుకోలే..

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నసర్లాబాద్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, ప్రభుత్వానికి చెందిన రసీదులను, స్టాంపులను వారే తయారు చేసి, అధికారుల సంతకాలను సైతం వారే చేసి, ఏ కంపెనీ నుంచి అయినా లోన్ ఇప్పిస్తున్నారు. ఇటీవల ఈఘటన వెలుగుచూసింది.

నసురుల్లాబాద్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన నేనావత్ శ్రీకాంత్, సలావత్ శ్రీను హోమ్‌లోన్ తీసుకున్నారు. నాలుగు నెలలు లోన్ కట్టారు. రెండు నెలల నుండి లోన్ కట్టలేదు. దీంతో లోన్ ఇచ్చిన వెరిటాస్ ఫినాన్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీవారు వచ్చి ఈనెల 10న గ్రామకార్యదర్శికి తెలిపారు. లోన్‌కు సంబంధించిన పేపర్స్ చూపించారు. వాటిని పరిశీలించగా హజీపూర్ జీపికి సంబంధించిన రశీదు, ధ్రువీకరణ పత్రాలు కార్యదర్శి రాసినవి కావని, స్టాంపులు కూడా కావని, నకిలీవని తేలింది. స్టాంపులు, రసీదులు నకిలీవి తయారుచేసి తన సంతకాలు పోర్జరీ చేశారని నసురుల్లాబాద్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రెటరీ రజిత ఈ నెల 8న నసురుల్లాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సెక్రెటరీ రెండు ఫిర్యాదులు చేస్తే ఒక్క ఫిర్యాదుకు మాత్రమే పోలీసులు ఎఫ్ఐఆర్ చేశారు. ఆ విషయాన్ని ఫిర్యాదుదారులు ప్రశ్నించగా రెండు ఫిర్యాదులను ఒకే దగ్గర అనుసంధానం చేశామని సమాధానం చెబుతూ దాటవేస్తున్నారు. ఇదంతా బాగానే ఉంది. కానీ ఒక ఫిర్యాదులో తప్పు చేసిన నేనావత్ శ్రీకాంత్, సలావత్ శ్రీనును మాత్రం పోలీసులు అరెస్ట్ చేశారు. కానీ మరో ఫిర్యాదులో ఉన్న అసలు వ్యక్తి పత్రాలను సృష్టించిన సలావత్ మాంగ్య కొడుకుపై మాత్రం నేటికీ చర్యలు తీసుకోకుండా, ఆయన్ను త్వరలో పట్టుకుంటాం.. అరెస్టు చేస్తామంటూ పోలీసులు దాటవేస్తున్నారు. అసలు ఈ సమస్యకు కారకుడైన ఆయనను పోలీసులు ఏ మాత్రం పట్టించుకోకుండా వీరిద్దరిని మాత్రం అరెస్ట్ చేశారు. మరి ఆ ఒక వ్యక్తిని ఎందుకు వదిలేశారు అన్నది, నసర్లాబాద్ మండలంలో ఉన్న అధికారులకు, ప్రజలకు 1000 డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. ఈ ప్రశ్నకు పోలీసులు ఎంత త్వరగా సమాధానం తెలియజేస్తారో. వేచి చూడవలసిందే. అసలు బాధితులని అరెస్టు చేసి, శిక్షించి కఠిన చర్యలు తీసుకుంటేనే సమస్యకు పరిష్కారం అవుతుందని మండల ప్రజలు అంటున్నారు.



సత్యనారాయణ గౌడ్-సిఐ

హాజీపూర్ గ్రామానికి సంబంధించిన కేసు విషయంలో అసలు బాధితుడిని ఒకటి, రెండు రోజులలో పట్టుకొని అరెస్టు చేసి, చర్యలు తీసుకుంటాం.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-నిజామాబాద్


బోనాల పండుగలో పాల్గొన్న సంఘ సభ్యులు

నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి మున్నూరు కాపు పటేల్ సంఘం కృష్ణాపూర్ కాలనీ మాధవ్ నగర్‌లో మంగళవారం బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. సంఘం అధ్యక్షులు రవి పటేల్, సెక్రటరీ రాజా ప్రసాద్ పటేల్, ట్రెజరర్ గంగా కిషన్ పటేల్, వైస్ ప్రెసిడెంట్ కరోల్ల గోపి పటేల్, జాయింట్ సెక్రెటరీ నవీన్ పటేల్ పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

నవతెలంగాణ-ఎడపల్లి

లైన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో మంగళవారం లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ బాబురావు జన్మదినం సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలోని నిరుపేద పేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని, పేద నిరుపేద, ప్రజలకు మరిన్ని ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నలను ఆయన పొందాలని లైన్స్ క్లబ్ ఎడపల్లి ప్రతినిధులు అన్నారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్, జిల్లా కోశాధికారి కారటూరి సూర్యనారాయణ, ఎడపల్లి అధ్యక్షులు మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు బంజశంకర్, కోశాధికారి గంగారెడ్డి, నార్ల కాశీనాథ్ గుప్తా, కదం ప్రకాష్ రావు, మెర్సి, రాణి, పుష్పలత, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు..

అమ్మపాలు అమృతం

- ఐసిడిఎస్ ఆధ్వర్యంలో

రేపటి నుండి తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-ఆర్మూర్

తల్లి పాలు అమృతంతో సమానం .శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు రోగ నిరోధక శక్తిని పొందాలంటే తల్లిపాలు పట్టించాల్సిందే. తల్లి పాలను పుట్టిన బిడ్డకు పడితే బిడ్డతో పాటు తల్లికి ఎన్నో లాభాలు ఉన్నాయి .ఎన్నో రకాల వ్యాధులు రాకుండా ఉంటాయి. ఇంతటి విశిష్టత కలిగిన తల్లిపాలను బిడ్డ ఎంత వయస్సు వచ్చేవరకు ఇవ్వాలి? రోజుకు ఎన్నిసార్లు పట్టాలి? తల్లిపాలు పుష్కలంగా రావాలంటే ఏం చేయాలి? ముర్రుపాలు ఎప్పుడు పట్టాలి?.. ఇలాంటి అంశాలపై చాలామందికి అవగాహన ఉండదు. ఇలాంటి అంశాలను వారికి తెలియజేస్తూ తల్లిపాల ప్రాముఖ్యతను చాటేందుకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటి నుండి వారోత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో గర్భిణీలు బాలింతలకు అవగాహన కల్పించడానికి అంగన్వాడి కేంద్రాల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు.కాగా గత నెల రోజుల నుండి పలు అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు, ఆయాల కు రిటైర్మెంట్లు రావడంతో పలుచోట్ల అస్తవ్యస్తంగా సెంటర్లు నడుస్తున్నాయి.

తల్లిపాల దినోత్సవం మొదలైంది ఇలా...

ఇటలీలోని ఫ్లోరెన్స్ నగరంలో ఇన్నోసెంటి సెంటర్లో 1990 జూలై 30 నుంచి ఆగస్టు ఒకటి వరకు ప్రపంచ స్థాయి అంతర్జాతీయ సమావేశం జరిగింది. తల్లిపాల విశిష్టతను గుర్తించిన ఈ సమావేశం ఏటా ఆగస్టు ఒకటిన తల్లిపాల దినోత్సవం నిర్వహించాలని ప్రకటించింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుంచి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు. తల్లిపాలపై తల్లుల్లో ఉన్న అపోహలు తొలగించి తల్లిపాల గొప్పతనం చాటి చెప్పడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం.



ముర్రుపాలు తప్పనిసరి ఎందుకంటే...

బిడ్డ పుట్టిన మొదటి అరగంట లోపు తల్లులకు వచ్చే పాలను ముర్రుపాలు అంటారు. వీటిని కచ్చితంగా శిశువుకు పట్టాలి. ఈ పాల వల్ల రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా బిడ్డకు సమతుల్యమైన పోషకాహార పదార్థాలు అందుతాయి. ఇందులో మాంసకృత్తులు, విటమిన్ ఏ ఉంటుంది. వ్యాధులు రాకుండా ముర్రుపాలు బిడ్డను జీవితకాలం కాపాడుతాయి. శిశువు పేగులను శుభ్రం చేసి మొదటి మల విసర్జనకు తోడ్పడుతాయి. తల్లులు సహజంగా బిడ్డకు సరిపడా పాలు రావడం లేదని అనుకోవడం అపోహ మాత్రమే. బిడ్డ పుట్టిన మూడు నాలుగు రోజుల వరకు తల్లిపాలు రావని తేనెతో పాటు పంచదార నీళ్లు, గ్లూకోస్ వాటర్ పట్టకూడదు. ఆరు నెలల వరకు బిడ్డకు తప్పనిసరిగా రోజు 8 నుంచి 10 సార్లు పాలు ఇవ్వాలి.

బిడ్డకు లాభాలు ఇవి..

తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతూలిత ఆహారాన్ని అందిస్తాయి. శిశువుకు నాణ్యమైన ప్రోటీన్లు అంది మెదడు వికసిస్తుంది. ఈ పాలలో విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులోని లాక్టోజ్ వల్ల కాల్షియం నిలువలు పెరుగుతాయి. బిడ్డకు రక్తహీనత నుంచి కాపాడుతాయి. తొలి నెలలో శిశువుకు వివిధ రకాల అంటూ వ్యాధుల బారినుంచి కాపాడుతాయి. బిడ్డ మనోవికాసానికి తోడ్పడతాయి. మృదువైన మల విసర్జనకు, మలబద్ధకం సమస్య నివారణకు తోడ్పడతాయి. జీర్ణ మండలాన్ని వృద్ధి చేస్తాయి తల్లి పాల ద్వారా డయేరియా, న్యుమోనియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి బిడ్డలను కాపాడుకోవచ్చు. క్యాన్సర్, చెవికి సంబంధించిన వ్యాధులు గుండె జబ్బుల నుంచి కూడా తల్లిపాలు రక్షణ కల్పిస్తాయి. ఎలర్జీ, అస్తమా, డయాబెటిస్ వంటి వ్యాధులు రావు. బాల్యంలో, యవ్వనంలో ఊబకాయం వచ్చే ప్రమాదం తక్కువ.

తల్లికి ప్రయోజనాలు ...

తల్లులు చనుబాలు ఇవ్వడం వల్ల గర్భాధారణ తర్వాత రక్తస్రావ ప్రమాదం తగ్గడంతో పాటు త్వరగా కోలుకుంటారు. జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారు. చను బాలు ఇవ్వడం ద్వారా ఊబకాయం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. గర్భానికి పూర్వం ఉన్న బరువును తిరిగి పొందగలుగుతారు..

పుష్కలంగా రావాలంటే...

గర్భిణిగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి. పాలు, చేపలు, గుడ్లు, వెల్లుల్లిపాయ, తాజా కూరగాయలు, పండ్లు తగిన మోతాదులో తీసుకోవాలి. ఆహారంలో తీపి పదార్థాలు ఉంటే సహజంగా దొరికే పండ్లు శుభ్రంగా కడిగిన తర్వాతే తినాలి.

జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య కోసం....

జిల్లాలో బోధన్, భీంగల్, నిజామాబాద్ అర్బన్, రూరల్ ఆర్మూర్ ప్రాజెక్టులు ఉన్నవి వీటి పరిధిలోని 15 అంగన్వాడి కేంద్రాలు ఉండగా, ఇందులో మూడు నుంచి 6 ఇళ్లలోపు చిన్నారులు 54,170 మంది నమోదై ఉన్నారు. వీరికి అంగన్వాడి కేంద్రాల్లో ఒక పూట సంపూర్ణ భోజనంతో పాటు ఆట పాటలతో బోధన అందిస్తున్నారు. కాగా ప్రభుత్వం గత నెల రోజుల నుండి పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా శిక్షణ తరగతులు నిర్వహించారు. గడిచిన జూన్, జూలై, ఆగస్టు సెప్టెంబర్ వరకు ఇచ్చిన పాఠ్య ప్రణాళిక ప్రకారం చిన్నారుల్లో నైపుణ్యాలు, మానసిక అభివృద్ధి తెలివితేటలు పెంచే అంశాలు నేర్పించనున్నారు.

తల్లిపాలు శిశువుకు ఎంతో మేలు..



పుట్టిన ప్రతి బిడ్డకు ఆరునెలపాటు కచ్చితంగా తల్లిపాలు అందించాలి. తల్లి నుంచి మొట్టమొదటి వచ్చే పాలను పిల్లలకు ఇవ్వకూడదని అపోహ ఉంది. కానీ అది సరైనది కాదు. మొదటి మూడు రోజుల పాటు వచ్చే పాలల్లో ముర్రుపాలలో కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇది బిడ్డ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. కొలెస్ట్రాల్లో ప్రోటీన్, పాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి బిడ్డకు రోగ నిరోధక శక్తినిస్తాయి .

వెంకట రమణమ్మ, అంగన్వాడి సూపర్వైజర్.
పిప్రి సెక్టార్

అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తున్నాం..



ఇటీవల నిర్వహించిన శిక్షణ తరగతులతో అంగన్వాడి కేంద్రాలు మరింత బలోపేతం అయ్యాయి. చిన్నారులకు మెరుగైన బోధన అందించేందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయుక్తం. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

పి. చంద్రకళ,
అంగన్వాడి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు, ఆర్మూర్

సస్పెన్షన్ ఎత్తివేయాలని ఉపాధ్యాయల నిరసన


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఈ మధ్యనే ఉపాధ్యాయురాలిపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని భోజన సమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ పాఠశాలలోని ఆంగ్లోపాధ్యాయురాలు శిరీష విద్యార్థుల ప్రవర్తన, హెయిర్ స్టైల్ బాగా లేకపోవడంతో కొద్దిమంది విద్యార్థులను మందలించిందన్నారు. ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి శిరీషపై వేసిన సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోపాల్‌లో హిందీ, ఆంగ్ల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో మధ్యాహ్న భోజన సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బట్టు కృష్ణారెడ్డి , రుద్రంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భావి భారత పౌరులని తీర్చిదిద్దేది గురువులేనని అన్నారు. క్రమశిక్షణ అనేది విద్యార్థులకు ముఖ్యమైందని, విద్యార్థుల వేషాధారణ, హెయిర్ స్టైల్ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు మంచి చెడు చెప్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే కాబట్టి సస్పెన్షన్ వేటు వేయడం తగదని అన్నారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని ప్రభుత్వానికి చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవింద్, వివిధ సంఘాల బాధ్యులు మోపాల్, నిజామాబాద్ మండల హిందీ ఆంగ్ల భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి చలో అసెంబ్లీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

నేటి చలో అసెంబ్లీని విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు తెలిపారు. ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. సందర్భంగా నాయకులు ప్రిన్స్, వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి, నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. విద్యరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకు దూరం చేయటమే ప్రభుత్వ ధ్యేయంగా ఉందని విమర్శించారు. ప్రైవేటు పాఠశాలలకు బడా కార్పొరేట్ కాలేజీలకు ఊడిగం చేయటానికే ప్రభుత్వవిద్యపై చిన్న చూపు చూస్తు కేవలం 7.3శాతం నిధులు మాత్రమే ఇచ్చిందని అన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగభృతి గురించి అసలు ప్రస్తావన లేదు అని వారు మండిపడ్డారు. నిరసనలో భాగంగా నేడు ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉందని దీనికి పెద్ద ఎత్తున విద్యార్థులు, నిరుద్యోగులు రావాలని వారు కోరారు. రాష్ట ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి నిధులు పెంచాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని, విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్మెంట్ తక్షణమే విడుదల చేయాలని. విద్యాశాఖ మంత్రిని నియమించాలి, హాస్టల్ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించి సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిశాంత్, కైఫ్, అర్షిల్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ ఫోర్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-బాల్కొండ


అన్నదానంలో పాల్గొన్న విద్యార్థులు

లయన్స్‌క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహతి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి.బాబురావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు అందే వెంకటగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలకు పెన్నులు, పుస్తకాలు అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ ద్యావతి పోశెట్టి, ట్రెజరర్ గోడ్కే శంకర్, ప్రోగ్రాం చైర్ పర్సన్ సిహెచ్ కిషన్, కొ-చైర్ పర్సన్ భూస రత్నాకర్, సభ్యులు బరిగిడి మల్లేష్, అల్వాల వెంకటేష్, మెడికల్ నరేందర్, కళ్యాణ్ రాజేందర్, భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాల అమలుకు ఉద్యమిద్దాం

నవతెలంగాణ-బోధన్

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలుకై ఉద్యమించాలని సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ పిలుపునిచ్చారు. మంగళవారం బోధన్ పట్టంలో నిర్వహించిన గోడప్రతుల ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ. అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ వెంటనే రేషన్ కార్డులను మంజూరు చేయాలని, బీడీ కార్మికులకు, జీవన భృతి, వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, గీతా తదితర అన్ని రకాల పింఛన్లను ఇవ్వాలని, సొంత స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలని, స్థలాలు లేనటువంటి వారికి డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని అన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులను వెంటనే చేయాలని, వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం 12వేల రూపాయలను అవసరాలకు అనుగుణంగా పెంచి ఇవ్వాలని, ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రైతుల అప్పులను 2 లక్షల రూపాయాలు ఏకకాలంలో మాఫీ చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు ఆగస్టు 1వ నుండి 8వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో, 8న జిల్లా కేంద్రాల్లో ఆందోళన, ధర్నా తదితర నిరసన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఆగస్టు 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల ముందు, 8న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా,ఆందోళనలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పడాల శంకర్, సి.హెచ్. గంగారం, ఎస్.బాలయ్య, బి. సాయిలు, రాజు, శంకర్, సి.హెచ్. లక్ష్మీబాయి, అరుణ, సూర్య కళ, బి.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బర్దిపూర్‌లో ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-బోధన్

మండలంలోని బర్దిపూర్ గ్రామంలో మంగళవారం గ్రామస్తులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామదేవతల ఆలయాలకు చేరుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సంతోషాలతో ఉండాలని మొక్కలు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ డైరెక్టర్ సేవలు ఎనలేనివి


మాట్లాడుతున్న అధ్యక్షులు, సెక్రటరీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు సేవలు ఎనలేనివని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా అధ్యక్షులు సుబ్బారావు, సెక్రటరీ పోశెట్టి అన్నారు. వారు సూచించిన సేవా మార్గంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా సమితి పనిచేస్తుందని వారు తెలిపారు. ఈ మేరకు మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్‌లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు 68వ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రీజినల్ సెక్రెటరీ శ్రీనివాసరావు, జోనల్ చైర్మన్ నవిత, సభ్యులు రాజ్యలక్ష్మి, రమాదేవి వెంకటలక్ష్మి, సవిత, మంజూష, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాలి

- సీపీ కల్మేశ్వర్
- ముగిసిన ప్రమాద రహిత వారోత్సవాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


డ్రైవర్లను సన్మానించిన ఆర్టీసీ అధికారులు

డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ ప్రయాణికులను గమ్యాన్ని సురక్షితంగా చేర్చాలని సిపి కల్మేశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, నిజామాబాదు రీజియన్ లో ఈనెల 24 నుండి 30 వరకు జరుగుతున్న ప్రమాద రహిత వారోత్సవాలు భాగంగా నిజామాబాద్ డిపో -2 నందు ప్రమాద రహిత వారోత్సవాలు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా కమిషనర్ ఆఫ్ పోలీస్ కల్మేశ్వర్ శింగేనవార్, రీజినల్ మేనేజర్ కె. జానిరెడ్డి హాజరై ప్రమాద రహిత డ్రైవర్లను ప్రశంసించారు. నిజామాబాద్ రీజియన్‌లో డిపో ల వారిగా 3 ఉత్తమ ప్రమాద రహిత డ్రైవర్ సోదరులకు అవార్డులు అందజేశారు. ఈనెల 01 నుండి 15 వరకు ప్రయణించిన మహిళా ప్రయాణీకులకు విజేతలుగా ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ ప్రయాణీకులను గమ్యాన్ని చేర్చాలని సూచించారు. అంతేకాకుండా ప్రయాణనికులు ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యుల గానే వ్యవహరిస్తూ బస్సులు నడిపించాలని ఆర్టీసీ డ్రైవర్లకు సెలవిచ్చారు. ప్రయాణీకులకు ప్రమాద రహిత, సురక్షిత, సుఖవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్న అర్టిసిలో ప్రమాద రహిత వారోత్సవాలు సంస్థ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ప్రయాణీకులకు చేరవేసెందుకు మీవంతు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఓ) ఎస్. సరస్వతి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఏం) వి. శంకర్, డిపో మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో తెలుగు సముదాయ సమావేశం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న అధ్యక్షతన తెలుగు సముదాయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కమ్మర్ పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల మండలాలకు చెందిన తెలుగు భాషోపాధ్యాయులు 26 మంది పాల్గొన్నారు. వీరికి ఎన్ఏఎస్-2024 పై తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చారు. నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నేషనల్ అచివ్ మెంట్ సర్వే 2024లో భాగంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల 3, 6, 9 తరగతుల విద్యార్థులకు నవంబర్‌లో నిర్వహించే జాతీయ సాధన సర్వే 2024 పరీక్షకు సిద్ధం చేయుటకు ఉపాధ్యాయులకు పలు సూచనలు, పరీక్ష విధానంపై అవగాహన కల్పించారు. సమావేశంలో మండల విద్యాధికారి ఆంధ్రయ్య గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారి కే. గంగాధర్, ఆర్పీలు పుట్ట రాజేశ్వర్, వంగరి మధుసూదన్, మూడు మండలాల భాషోపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాల ఆర్పీలు మారుతీ, అశోక్, శ్యామల, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నీరు నిలువకుండా మొరం వేయాలి

- పంచాయతీ రాజ్ డిఈ రాజయ్య

నవతెలంగాణ-రెంజల్


పాఠశాల గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న డీఈ

మండల కేంద్రమైన రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నీరు నిండిపోవడంతో వాటిని తొలగించడానికి పాఠశాల ఆవరణను మంగళవారం ఆయన సందర్శించి కాంట్రాక్టర్ తో మాట్లాడారు. ఆవరణ మొత్తం బురదమయం కావడంతో చిన్నారులకు తీవ్ర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నీటిని తొలగించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అవసరమైతే నీరు నిల్వ ఉండకుండా మొరం పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరిండెంట్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనేయులు, ఏయ్ వినయ్ కుమార్, ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సర్వే పరిశీలన


ఆరోగ్య సర్వే నిర్వహిస్తున్న కేంద్ర వైద్యాధికారి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లిలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పిస్తూ వైద్య సిబ్బంది చేస్తున్న ఆరోగ్య సర్వేను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుప్రియ మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు నివాస గృహాలను సందర్శించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా మొదలగునవి వ్యాపిస్తాయని తెలిపారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం రోజు ఫ్రైడేగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, ఏఎన్ఎం గీత, తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి సుప్రియ, రైతులు వీడియో కాన్ఫరెన్స్ ఉదయం 10.30కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుప్రియ మాట్లాడుతూ.. ఋణ మాఫీలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తనకు సంప్రదించాలని తెలిపారు. రైతు రుణమాఫీలో రూ.లక్ష 50 వేల వరకు రైతుల రుణాలు మాఫీ చేయడం జరుగుతుందని, అందుకే అందరూ ఈ సమావేశంలో పాల్గొన్నామని తెలిపారు.

అక్రమ మొరం అడ్డుకున్న వారిపై రాళ్లతో దాడి

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మాదాపూర్ గ్రామ శివారులో సోమవారం అర్థరాత్రి అక్రమంగా మొరాన్ని తరలిస్తున్నారని తెలిసిన గ్రామ యువకులు అడ్డుకున్నారు. వారిపై మొరం మాఫియా రాళ్లతో దాడి చేసినట్లు గ్రామస్థులు మంగళవారం తెలిపారు. అక్రమ మొరం తరలిస్తున్నారని గ్రామస్థులు పోలీసులను ఆశ్రయించడంతో రెండు టిప్పర్లను తీసుక వచ్చి పోలీసు స్టేషన్‌లో ఉంచారు. గ్రామ శివారులోని గుట్టల నుంచి మొరం తవ్వకాలకు అనుమతులు ఇవ్వ వద్దని తహశీల్దార్ షబ్బీర్ కు గ్రామ కమిటీ అధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.